తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
6 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :


# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

- రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన స్పెషల్ సీఎస్, కలెక్టర్, పిఓ.



**ఏటూరునాగారం, ఆగష్టు 05(జనంసాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు. మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పిఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూమ్, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపస్ చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పిఓ తో కలిసి వైటిసి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఎన్డీఆర్ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏపిఓ వసంతరావు, డిడి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
- వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి
- వైద్యులు అప్రమత్తంగా ఉండాలి
- యూరియా అమ్మకం సజావుగా సాగాలి
- ఆశ్రమ పాఠశాల,ఆసుపత్రి, సహకార సంఘాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 05 ( జనం సాక్షి ) :**వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలని,వర్షపునీరు ఎక్కడ ఆగకుండా చూడాల ని,పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండా లని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళ వారం స్టేషన్ ఘనపూర్ లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల,హాస్టల్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్లో సానిటేషన్ మిగతా 9లో..



## కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి

- రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు

**లక్షెట్టిపేట ఆగస్టు 05 (జనం సాక్షి) :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాం చందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం లక్సెట్టిపేట పట్టణంలోని కరీంనగర్ చౌరస్తా వద్ద బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతాంగం కోసం ఎన్నో మార్లు ఎన్నో పంటలకు ఎంఎస్పీని పెంచిన ఘనత మోడీ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కిసాన్ సామాన్ కింద ఆరువేల రూపాయలను రైతుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. మొట్టమొదటిసారి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు రైతుల కోసం అది చేస్తాం ఇది చేస్తామని మాట్లాడిన తర్వాత కూడా రైతుల ఆత్మహత్యలు పెరిగాయేతప్ప తగ్గలేదన్నారు. రెండో మారు గెలిచినప్పుడు రైతుబంధు సరిగా వేయలేక రుణమాఫీ సరిగా చేయలేక రైతుల ఆగ్రహాన్ని చవి చూసా రన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిందని ప్రభుత్వం రాగానే వారు రైతులకు భరోసా ఇచ్చారని అదేంటంటే రైతులకు రైతుబంధు కింద 12 వేలకు మరో మూడు వేలు జత చేసి 15 వేలు ఇస్తామని , అలాగే దానిని కౌలు రైతుల కు కూడా వర్తింప చేస్తామని పేర్కొన్నప్పటికీ రైతుబంధు అందరికీ రాలేదన్నారు. అలాగే రుణమాఫీ కూడా మిగతా 9లో..

## కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించకుండా నిందలు వేయడమే కాంగ్రెస్ పని

- కాళేశ్వరం ప్రాజెక్టు పై కమిషన్ రిపోర్టును ఖండిస్తున్నాం
- మాజీ మంత్రి రెడ్యా నాయక్



**మరిపెడ ఆగస్టు 5 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వార నీరు అందించకుండా నిందలు వేయడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీ ఆర్ ఎస్ పార్టీ పై నిందలు వేయడమే సరి కాదు అని. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి రెడ్యా నాయక్ అన్నారు. మంగళ వారం ఆయన మరిపెడలో ని జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మన్ నవీన్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రెడ్యా నాయక్ మాట్లాడారు. కాళేశ్వరం కమీషన్ కాంగ్రెస్ పార్టీ కమిషన్ గా పనిచేసింది. పీయూ ష్ ఘోష్ కాంగ్రెస్ కార్యకర్తలాగ పనిచేసి కాంగ్రెస్ లీడర్లు మాట్లాడిన విషయాలనే రిపోర్టులో పొంద పరిచాడు.కెసిఆర్ ఆధ్వర్యంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నీరు గార్చి లక్ష ఎకరాలను ఎండ బట్టే కుట్రకు తెర లేపారన్నారు. తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు..వర్షాలు లేక పంటలు ఎందుకుంటే కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సోయి లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందనీ విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు ఎప్పుడనీ ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేతులెత్తేసింది .కాంగ్రెస్ ప్రభుత్వం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు గాని కోటి మందినీ కోటీశ్వరులను చేస్తా అని మాయ మాటలు చెపుతున్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేక పోతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధి నీ కాంగ్రెస్ ప్రభుత్వం కుంటు పడేలా చేస్తుందన్నారు. గ్రామాల్లో వీధి లైట్లు పెట్టించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లకు డీజిల్ లేక కలెక్టర్ లు స్వాధీన పరుచుకొని దుస్థితికి తీసుకొచ్చారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మిగతా 9లో..

# బస్సులో దొరికిన బ్యాగ్ అప్పగింత

• డీఎం పండరి



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 05,(జనంసాక్షి):** నిజామాబాద్ నుండి నిర్మల్ వస్తున్న బస్సులో ఒక బ్యాగ్ దొరికింది కండక్టర్ గమనించి నిర్మల్ డిపోలో అప్పగించారు.డిపోమేనేజర్ కె.పండరి ఆధ్వర్యంలో డిపో అధికారులు అది తెరిచి చూడగా 7 గ్రాముల బంగారు చైన్, సెల్ ఫోన్ ఆధార్ కార్డులు,పాన్ కార్డులు ఉన్నాయి.ఆధార్ కార్డు పై ఉన్న సెల్ ఫోన్ నంబరు కు ఫోన్ చేసి సదరు వ్యక్తి ని పిలిపించి వివరాలు అడగగా మేము బస్సులో ఎక్కి బ్యాగ్ పోయింది అని దిగిపోయాము అని చెప్పారు.డిపో క్యాషియర్ ఎన్. ఆర్.శేఖర్ బ్యాగును అప్పగించారు.బ్యాగును భద్రంగా అప్పగించిన విలాస్ కండక్టర్‌ను డిపో మేనేజర్ అభినందించారు.

## కిషోర రక్ష ఆరోగ్య హెల్త్ కార్డు ప్రతి విద్యార్థికి అందిస్తాం

• ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ




**చెన్నారావుపేట, ఆగస్టు 5(జనంసాక్షి):** ప్రతి విద్యార్థికి అవసరమైన ఆరోగ్య సమాచారం అందించటమే కిషోర రక్ష ఆరోగ్య కార్డు ఉద్దేశ్యమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. మంగళ వారం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, షుగర్, థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, రక్తలేమి గురించి హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు చేసి కార్డులో వివరాలు నమోదు చేసి పిల్లలకు అవసరమైన మందులు, ఆహార నియమాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, డాక్టర్ వినోద్ కుమార్, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఎన్ఆర్ కేఎస్ 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బచ్చన్నపేట ఆగస్టు5 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం లోని భవన నిర్మాణరంగాల కార్మిక సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మి కుల పక్షాన ప్రతి సమస్యకు ముందుండి పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సం ఘం బిఎన్ఆర్ కేఎస్ అని అన్నారు. కార్మికుడు బ్రతికున్నంత వరకు లేబర్ కార్డును కొనసాగించాలని, 50 సంవత్సరాలు నిండినా ప్రతి కార్మికుడికి 5000 రూపాయల పెన్షన్ ఈఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని డిమా ండ్ చేశారు. అనంతరం బి.ఎన్.ఆర్.కె కార్మికుడు పెని మిల్లి కిష్టయ్య అనారోగ్యానికి గురై గత రాత్రి మృతి చెందగా బచ్చన్న పేట టౌన్ అధ్యక్షులు గంధమల కృష్ణయ్య విషయం తెలుసుకొని నిత్యం మనతో కలిసి పని చేసి నటువంటి కార్మికుడు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించి తన పార్థు దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి 3000 రూపాయల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో,రాగిరి సత్యనారాయణ, అల్వాల రాజు, కొల్లూరు రామ చంద్రం, దేవరకొండ వెంకటయ్య, పెనిమిల్లి నరసయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ

• గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో
• 350 మంది పేద విద్యార్థులకు పంపిణీ

**మంగపేట ఆగస్ట్ 05(జనంసాక్షి):** మండలంలో జెడ్పీ పాఠశాలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛందసేవా సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో మంగళవారం వివిధ పాఠశాలకు చెందిన 350 మంది విద్యార్థి, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గంపోనీగూడెం, బోరు నర్సాపూర్, అబ్బాయిగూడెం, తిమ్మంపేట, బాలన్నగూడెం, శనగకుంట, నరసింహసాగర్, నరేంద్రరావుపేట, గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 350 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు, నోట్ పుస్తకాలు ఒకటి రెండు మూడు తరగతులకు నాలుగు నోట్ బుక్స్ మరియు నాలుగు ఐదు తరగతులకి, ఐదు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులు మండల విద్యాశాఖ అధికారి మేనక, ప్రొహిబిషనరీ ఎస్సై శ్రీకాంత్‌లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంఈఓ మేనక మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు కే.పుల్లారావు ముద్రం రాజేష్, కంతి ముత్తయ్య, పి .ప్రశాంత్, కే ఏసుబాబు, ఎం నగేష్, కే లక్ష్మణ్, కే రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

• బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**పర్వతగిరి ఆగస్టు 05 (జనంసాక్షి):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చీమల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి ప్రతి గడప గడపకి బూత్ అధ్యక్షుడు మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆరెస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్. తమ పదవికాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు. విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కల్యాణలక్ష్మి తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు. సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం అందించింది బిజెపి. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అందించిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ.1.5 లక్షల కోట్లు వెచ్చించింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకారమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా, మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారినే ఎంపిక చేసి బిజెపి బలపరుస్తోంది. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, మీ గ్రామం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్, మండల ప్రభారి రేసు శ్రీనివాస్ మరియు మండల ప్రధాన కార్యదర్శి జాటోత్ ఉపాధ్యక్షులు గోనె సంపత్, కిసాన్ మో ర్చా అధ్యక్షులు చీమల చంద్రయ్య, బీజే వైఎం మండల అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బాదావత్ మారుతి, అధ్యక్షులు నవీన్, కుమార స్వామి, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు భోగ సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**కాసిపేట ఆగస్టు 5(జనంసాక్షి) :** దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ ఐటిడిఏ గిరిజన ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మాదిగ హక్కుల దండోరా సంఘం తరపున విద్యార్థులకు బ్యాగులు పలకలు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేశారు విద్యతోనే విజ్ఞానం పెరుగుతుందని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉంటారని మాదిగ హక్కుల దండోరా సంఘం మండల అధ్యక్షులు అటుకపురం రమేష్ అన్నారు నిరుపేద విద్యార్థులకు పాదరక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద నరసయ్య, చొప్పదండి వెంకటేష్, తాండ్ర నవీన్, కొత్తూరి నర్సయ్య, కర్రావుల సాయి, ఉపాధ్యాయుడు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**ఖానాపూర్ రూరల్ 5 ఆగష్టు (జనంసాక్షి):** ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు సుభాష్ నగర్ లో కొత్త రేషన్ కార్డులు మరియు కుటుంబ సభ్యుల పేర్లు కొత్తగా నమోదు చేసుకున్న వారికి రేషన్ కార్డులని మంగళవారం అందజేసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, మండల మైనార్టీ అధ్యక్షులు సలిం ఖాన్, వార్డు ఆఫీసర్ సంతోష్ ,మెప్మా ఆర్పీ నారాయణ.

## అంగన్వాడి సెంటర్లో తల్లి పాలు వారోత్సవాలు



**సారంగాపూర్,ఆగస్టు5 (జనంసాక్షి):** బిడ్డకు తల్లి పాలను తప్పనిసరిగా ఇవ్వాలని.. అప్పుడే శిశువు ఆరోగ్యవంతంగా పెరుగుతారని అంగన్‌వాడి సూపర్ వైజర్ భారతి అన్నారు. మండలంలోని , కౌట్ల బి,శాంతి నగర్ గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లో అవగాహన కల్పించి మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ఆరునెలల తరువాత పిల్లకి పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని.. అప్పటివరకు తల్లి పాలు మాత్రమే పట్టివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ రాద , పాల్గొన్నారు.

## బజరంగ్దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ గా తంగళ పెల్లి రాజశేఖర్



**ఖానాపూర్ రూరల్ 5 ఆగష్టు (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా లయన్స్ క్లబ్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి చింతల వెంకన్న,విభాగ్ కార్యదర్శి తమ్మల కృష్ణ,జిల్లా కార్యదర్శి మూర్తి ప్రభాకర్,జిల్లా అధ్యక్షుడు జాదవ్ విఠల్ నూతన బజరంగ్ దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ గా తంగళ పెల్లి రాజశేఖర్ కు బాధ్యతలను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరుల యాదితో కల్లు గీత కార్మికులహక్కుల కోసం పోరాటం

- ఏటూరునాగారంలో రామాలయం గుడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- బైక్ ర్యాలీని ప్రారంభించిన సోసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్
- గర్జించిన కల్లు గీత కార్మికులు
- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన
- రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్





**ఏటూరునాగారం,ఆగష్టు 05(జనంసాక్షి):** ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలుచేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం కల్లు గీత అమరుల యాదిలో హక్కులకై పోరాడుదాం అనే నినాదంతో ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతిని పురస్కరిం చుకొని బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమం సోసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంకు ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతు, కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కల్లు గీత అమరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీత సోసైటీలను పునరుద్దరణ చేయాలనీ. పెండింగ్ లో ఉన్నా టాడి కార్పొరేషన్ మరియు ఎక్స్ గ్రేషియాలు విడుదల చేయాలనీ మెడికల్ బోర్డు సర్టిఫికెట్ లు సులభతరం చేయాలనీ వృత్తి పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ ఏటూరునాగారంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్, సంఘం మండల నాయకులు కునూరు అశోక్ గౌడ్, రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డం రాజ మొగిలి గౌడ్, మొడెం రమేష్ గౌడ్, గడ్డం వినయ్ గౌడ్, గడ్డం బిక్షపతి గౌడ్, సప్పిడి రామ్ నర్సయ్య గౌడ్, సదానందం గౌడ్, తాటి లచ్చులు గౌడ్, తాళ్లపెల్లి మోహన్ గౌడ్, సప్పిడి రాము గౌడ్, తాళ్లపెల్లి గోపి, సంపెట దామోదర్ గౌడ్, ఏడుకొండలు, రాజశేఖర్ గౌడ్, సదానందం గౌడ్, తాటి లచ్చులు గౌడ్, కనకసేన గౌడ్, మధు గౌడ్, ప్రభాకర్ గౌడ్, తదుక శ్రీధర్ గౌడ్, మెట్టు నాగరాజు గౌడ్, పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, తో పాటు 60 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా మంత్రి కొండా సురేఖ వెంటనే చర్యలు చేపట్టాలి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు డిమాండ్

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 5(జనంసాక్షి):** వరంగల్ జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం తో సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు జరగకపోవడం శోచనీయమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కలెక్టర్ ఆఫీస్ నిర్మాణం సత్వరమే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈరోజు ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ ఏరియాలో నగర నాయకులు బండి కుమార్ అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఆయా జిల్లాల కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులు ఏర్పాటు చేయబడి పనిచేస్తున్నాయని అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లాను విభజించి ఐదు జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేశారని వరంగల్ కేంద్రంలో మాత్రం ఇంతవరకు ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా ఏర్పాటు చేయలేదని ఆయన విమర్శించారు.జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నటువంటి నల్లబెల్లి నెక్కొండ రాయపర్తి మండలాలకు చెందిన గ్రామ ప్రజలు వారి సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడానికి నేటికీ హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయముకు రావడానికి చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు.జిల్లాలో 13 మండలాల్లో ప్రస్తుతం 180 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని ఇటీవల ఏర్పాటు చేయబడ్డ నూతన గ్రామ పంచాయ తీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి నూతన మండలాలను ఏర్పాటు చేయాలని




ప్రభుత్వాన్ని ఆయన కోరారు.జిల్లాలో వరంగల్ నర్సంపేట రెండు రెవెన్యూ డివిజన్లు మాత్రమే ఉన్నాయని హనుమకొండ జిల్లాలో ఉన్న అయినవోలు మండలాన్ని వరంగల్ జిల్లాలో కలిపి వర్ధన్నపేట అయినవోలు రాయపర్తి పర్వతగిరి మండలాలతో వర్ధన్నపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.జిల్లాకు చెందిన రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నగరానికి చెందిన ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఇదే జిల్లాకు చెందిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్‌టియు నగర అధ్యక్ష కార్య దర్శులు బన్న నర్సింగం, ఎర్ర జయబాబులు మాట్లాడారు. నాయకులు మహమ్మద్ ఖాన్ భాస్కర్ గంధ్రతి హరిబాబు వీరన్నలతోపాటు పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు

**మహదేవపూర్ ఆగస్టు 5 (జనంసాక్షి):** రైతులకు 50% (సబ్సిడీపై) వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఇవ్వడానికి అందుబాటులో ఉంచామని ఏడిఏ కే శ్రీపాల్ తేలిపారు.సహాయ వ్యవసా య సంచాలకులు కే శ్రీ పాల్ వ్యవసాయ అధికారి ని సుప్రజ్యోతి సంబంధిత శాఖ సిబ్బందితో మంగళవారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏడిఏ మాట్లాడుతూ. మహదేవపూర్ డివిజన్‌లో గల 5 మండలాలకు సంబంధించిన సన్న చిన్న కారు రైతులకు 50% సబ్సిడీపై పెద్ద రైతులకు 40% పర్సెంట్ వ్యవసాయ పనిముట్లు మహాదేవపూర్ వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని స్ప్రేయర్లు 484, తైవాన్ స్ప్రేయర్లు 136, కల్టివేటర్లు 36, రోటోవేటర్లు 28, సీడీ కం ఫెర్టిలైజర్ (డ్రిల్) 6, బ్రష్ కట్టర్ 8, పవర్ విడర్ 4, వరిగడ్డి కట్టే మిషన్లు 9, మొత్తం 722. పనిముట్లను ప్రభుత్వం రైతులకు అందించడానికి. వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉంచారు. మహదేవపూర్ ,పలిమెల, మహ ముత్తారం, కాటారం .మల్హార్ , మండలాలకు చెందిన వ్యవసాయ రైతులు భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్.



ఆధార్ కార్డ్. అలాగే టాక్టర్ కు సంబంధించిన వస్తువు కొనుగోలుకు టాక్స్, ఆర్సి డీటెయిల్స్ ఫాస్ట్ ఫోటో సైజ్ ఫోటో. అప్లికేషన్ ఫామ్ తో పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏడి ఏకె శ్రీ పాల్ రైతులను కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని సుప్రజ్యోతి ఏఈఓలు ధర్మేందర్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు

## వేగవంతంగా చేసుకోవాలి



**నెరడిగొండ ఆగస్టు5(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగించాలని,ఇట్టి డబ్బులు వారం వారం లబ్ధిదారుల ఖాతాలో జమవుతాయని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.మంగళవారం రోజున మండలంలోని చింత గూడ బండ్లగూడ నంద్యానాయక్ తండా గ్రామాలలో పర్యటించి పలు సమస్యలను తెలుసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి పనులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని గత 10 సంవత్సరాలలో నేరడిగొండ మండలానికి ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో పలు సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతంగా చేయాలని,వారం వారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్ మాజీ ఎంపీపీ ప్రేమ్ సింగ్ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి సాబ్లే కైలాష్ బోథ్ ఆత్మ డైరెక్టర్ సాబ్లే అందుసింగ్ డైరెక్టర్ పులి సురేష్ సాబ్లే కేవల్ సింగ్ గంగారెడ్డి పటేల్ భీంరావు లక్ష్మణ్ ఊతంసింగ్ సర్దార్ సింగ్ ఇందల్ సింగ్ అంబు ఆశుపటేల్ భీంరావు పోత రెడ్డి యండి సద్దాం మౌలానా సంతోష్ భూమన్న పాల్గొన్నారు.

# రైతు వేదికల ద్వారా రైతు నేస్తం

## కార్యక్రమాన్నీ వినియోగించగలరు



**నస్పూర్(జనంసాక్షి):** సీతారాంపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రూ నాయక్,డివిజన్ ఎ.డి.ఏ అనిత,మండల వ్యవసాయ అధికారి మహేందర్,ఏ.ఈ.ఓ తిరుపతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటలకు దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (విసి)యూనిట్ లు కలిగిన అన్ని రైతు వేదికలో ప్రఖ్యాత రాష్ట్ర శాస్త్రవేత్తల బృందం ద్వారా రైతులు వ్యవసాయ సాగు మెళుకువలు,నూతన సాంకేతికతలు తెలియచేస్తారని కావున ప్రతి మంగళవారం రైతులు వారి దగ్గరలో గల రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్నీ వినియోగించగలరని తెలిపారు.అనంతరం మండలములో గల ఎరువుల దుకాణం నందు తనిఖీలు నిర్వహించారు,అవసరం మేర ఎరువులు అందుబాటులో ఉన్నాయని షాప్‌ల ముందు ఎరువుల ధరలు,స్టాక్‌ల పట్టికలను ప్రదర్శించాలని ఎరువులకు సంబంధించి రైతులు పట్టా పాస్ పుస్తకం,ఆధార్‌లతో ఎరువులు పొందాలని ఎరువుల యజమానులు ఎరువులను ఈ పాస్ ద్వారానే చేపట్టాలని రైతులు అవసరం మీరే యూరియా వాడాలని,కొనుగోలు చేయాలని ఇతర ఎరువులు అమ్మోనియం సల్ఫేట్,కాంప్లెక్స్ తగిన మోతాదులో వాడి నప్పుడు యూరియా వాడకం తగ్గించాలని రైతులకు తెలియచేశారు.

# విద్యార్థులకు మానసిక ఉల్లాసం ముఖ్యం

- యామిని తేజ్ చారిటబుల్ ట్రస్ట్ విశాల




**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 05(జనంసాక్షి):** విద్యార్థులకు మానసిక ఉల్లాసం చాలా ముఖ్యమైనదని యామిని తేజ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ప్రెసిడెంట్ మదుపతి విశాల అన్నారు. మహబూబాబాద్ జిల్లా సింగారం ప్రాథమికోన్నత పాఠశాలకు యామిని తేజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్ డ్రమ్ డొనేట్ చేశారు. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు, స్కాట్, మార్చ్ ఫాస్ట్ ద్వారా క్రమశిక్షణతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్‌తో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు నరేష్, శ్రీనివాసులు, సబిత, సునిత విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**పర్వతగిరి ఆగస్టు 05 (జనంసాక్షి):** పర్వతగిరి గ్రామం యందు పర్వతగిరి థర్డ్ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ గోల్కొండ మంజు భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తామని బిడ్డకు పుట్టినప్పటి నుండి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏ ఇతర ద్రవపదార్థాలు తాగిం చకూడదని తెలిపారు. పుట్టిన గంటలోపు తల్లి యొక్క పసుపు రంగు చిక్కటి పాలు అనగా ముర్రుపాలు అమృతం వంటిదని ఆ పాలను మాత్రమే తాగిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం ఎస్టర్ హాజరై మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు ముఖ్య అవసరమో తల్లులకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆశా వర్కర్ ప్రశాంతి అంగన్వాడి ఆయా భాగ్యలక్ష్మి తల్లులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన

### ఏటూరునాగారం పోలీస్



**ఏటూరునాగారం,ఆగష్టు 05(జనంసాక్షి):** ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబ రిస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు , ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పర్యవేక్షణలో భాగంగా నిరంతర పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ప్రాధాన్యత గుర్తించి గతంలో ఎటునారం పోలీస్ స్టేషన్ పరిధిలో పదుల సంఖ్యలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో , చాపల మార్కెట్, రామన్నగూడెం రహదారి మార్గంలో కమ్యూనిటీ కెమెరాలు 6సీసీ కెమెరాలు మరింత పర్యవేక్షణ మరియు ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరా ఏర్పాటు సందర్భంగా ప్రజ లకు సీసీ కెమెరాలు గురించి అవగాహన కల్పించి మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయడంలో భాగస్వాములు కావలసింది సీఐ ఏటూరునాగారం శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్, ఏఎస్ఐ సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్ షిప్‌కు హని గ్రీష్మ ఎంపిక



**భీమదేవరపల్లి ఆగస్టు 05(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగా పూర్ పాఠశాలకు చెందిన.హని, గ్రీష్మ ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 కప్పుకు ఎంపికైనట్టు,ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల8 నుంచి 10వరకు ఢిల్లీలో జరిగే కరాటే పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే టీచర్ రవిళి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు



**కాసిపేట ఆగస్టు 5(జనం సాక్షి):** కాసిపేట మండలంలోని సోమగూడెం అంగన్ వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక ఆధ్వర్యంలో తల్లి పాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లి పాలు ప్రాధాన్యత పై వివరించారు. అనంతరం అన్నప్రాసన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మంలో అంగన్ వాడీ టీచర్స్ వకుళదేవి, సుజాత, ఆశ వర్కర్ కాంత కుమారి,గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

## బి పాజిటివ్ రక్తదానం చేసిన యువకులు



**సారంగాపూర్,జులై5(జనంసాక్షి):** రక్తం అవసరం ఉంది అనగానే తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ ఎప్పుడూ ముందు ఉంటుంది నిరుపేదలకు ఎప్పుడు అండగా నిలిచింది రక్తదానం కాకుండా వేరే వేరే సమాజిక సేవలు చేస్తూనే ఉంటుంది. అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పది కావున నిర్మల్ హిందూ ముస్లిం యువకులు ఎవరికైనా రక్తం అవసరం ఉంది అని తెలుసుకొని వెంటనే రక్తం ఇవ్వడానికి సిద్ధమవ్వాలని తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు. రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అనే నినాదంతో మా సొసైటీ ముందుకు వెళ్లడం జరుగుతుంది .కులమత బేధాలకు అతీతంగా అన్ని వర్గాల అండగా ఉంది.మా సొసైటీ సైదాన్ రక్తం అవసరం ఉంది పిలవగానే వచ్చి కావేరి బ్లడ్ బ్యాంకులో రక్తదానం ఇవ్వడం జరిగింది .ఇలానే అందరూ రక్తమ వసరం ఉన్నదని వెంటనే తెలుసుకొని రావాలని సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి



**రామకృష్ణాపూర్, , ఆగస్టు 05 (జనంసాక్షి):** మందమర్రి మండలం గద్దెరేగడిలో ఓ యువకుడిపై దాడికి పాల్పడిన ఘటనపై ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ నెలమూడవ తేదీ రాత్రి పది గంటల సమయంలో భవాని రెస్టారెంట్ వద్ద, ట్రాక్టర్ డ్రైవర్ ఊటూరి హరీష్‌ను మద్యం తెచ్చి పెట్టమన్నందుకు నిరాకరించాడనే కారణంతో, పంగ శ్రీధర్ అనే వ్యక్తి తన మిత్రులు కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ ఏ బొక్కలగుట్ట శ్రీధర్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అతనిపై పలు పాత కేసులు ఉన్నట్టు, రౌడీషీట్ కూడా ఓపెన్ చేయబడినట్టు సీఐ వెల్లడించారు.మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి హెచ్చరిస్తూ, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించబోమని, రాత్రి మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.పాత నేరచరిత్ర కలిగినవారిపై గట్టి నిఘా కొనసాగుతోందని, వారి కదలికలను పోలీసులు నిరంతరం గమనిస్తున్నారని తెలిపారు. పట్టణ ఎస్.ఐ. రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో కాలసర్ప పూజలు



**కాళేశ్వరం ఆగస్టు 04 ,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో శ్రావణ మంగళవారం సందర్భంగా భక్తులు కాలసర్ప పూజలు నిర్వ హించారు. ఒకవైపు కాలసర్ప పూజలు మరోవైపు కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి అభిషేకాలతో ఆలయం సందడిగా మారింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బాలయ్య కార్య నిర్వహణ అధికారి మహేష్ అన్ని ఏర్పాట్లు చేశారు.

## ములుగు పోలీస్ ఆధ్వర్యంలో పట్టణం

### సపాయ్ వాడలో కార్డన్ అండ్ సర్చ్




**ములుగు ప్రతినిధి, ఆగష్టు 05(జనంసాక్షి):** జిల్లా ఎస్పీ శభారీష్ ఆదేశాల మేరకు ములుగు పట్టణంలో బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాములనుండి వలస వచ్చి పనులు చేస్తున్నారు, అందులో భాగంగా కొందరు దొంగతనములకు పాల్పడే అవకాశం ఉంది కావున ఈరోజు తెల్లవారుజామున 5:00 గంటల సమయంలో ములుగు పట్టణంలోని సపాయివాడ కాలనీని కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి వారి యొక్క ఆధార్ కార్డు వంటి గర్తింపు కార్డులను పరిలించడం జరిగింది, వాహనాలకు సంబంధించి పత్రాలను పరిశీలించి, ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా పై గల పాత కేస్‌లు ఏమైనా ఉన్నాయా అని పరిశీ లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు సీఐడి సురేష్, ములుగు ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర రావు, ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది టిజిఎస్పీ సిబ్బంది పాల్గొంన్నారు.ఈ కార్యక్రమములో సిఐ మాట్లాడు తూ ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమలకు పాల్పడకుండా ఎవరి పని వారు చేసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. అనంతరం వారి అంద రికి సైబర్ నేరాల పైన , డ్రైగ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది.

## మర్యాదపూర్వకంగా ఏరియా జిఎంని

### కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు




**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ చైర్మన్ కే భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రక్త నిధి కేంద్ర ఇన్చార్జ్ వి మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రస్తుతం రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వల కొరత కారణంగా రక్తదాన శిబిరాల నిర్వహణకు సహకరించ వలసినదిగా వినతి పత్రాన్ని అందజేసినారు. జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వారు మంచిర్యాలలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని,వారికి సింగరేణి సంస్థ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని,తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి




**పరకాల, ఆగస్టు 5 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బిజెపి నాయకులు పట్టణ కార్యా లయంలో వర్క్ షాప్ నిర్వహించారు.సర్వవ్యాప్తి సర్వస్పర్శ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి బిజెపి ప్రతి గడపకు బూత్ అధ్యక్షు డు అనే నినాదంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీపరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,పట్టణ ప్రధాన కార్యద ర్శిసంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు కుక్కల విజయ్ కుమార్, పావుశెట్టి శ్రీనివాస్, మిడిదొడ్డి నరేష్ , దంచనాదుల కిరణ్, పావుశెట్టి వెనిశెట్టి శారద బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి కస్తూర్బాలో ఫుడ్ పాయిజన్

- అస్వస్థతకు గురైన వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై ఆరా
- నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**చిట్యాల/మొగుళ్లపల్లి జూలై 5 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండలం, కొరికిశాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం లో పురుగుల అన్నం తిని వాంతులు, వీరేచనాలు, కడుపునొప్పితో దాదాపు 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారని దీనికి బాధ్యులైన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు .ఈ మేరకు మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,బిఆర్ఎస్ నాయకులతో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయంను సందర్శిం చి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వండి అని తన ఫోన్ నెంబర్ ఇచ్చాడు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తినే ఆహారాన్ని విషంగా మార్చేస్తున్నారు.కస్తూర్బా గాంధీ కళాశాలలో కలుషితమైన ఆహారం తిని 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన్నారు.ఈ సంఘటన సోమవారం ఉదయమే జరిగింది కానీ ఈ విషయం బయటకు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికి విద్యార్థుల పరిస్థితి విషమించటంతో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికీ చికిత్స అందించడం జరిగింది.నేను గత శుక్రవారం రోజున ఇదే కస్తూర్బా స్కూల్ సందర్శించడం జరిగింది.ఆ రోజు కుళ్ళిపోయిన కూరగాయలు, సొరకా యలు ఇవన్నీ కూడా బాగాలేవు. వాళ్లకు మెనూ ప్రకారం పెట్టాల్సినటువంటి కూడా ఫుడ్ పెట్టడం లేదు, పప్పు ఒక చెంచా,ఉల్లిగడ్డ పులుసు చేసి పెట్టడం జరిగింది. చాలామంది విద్యార్థులు చాలా తక్కువ కూర తక్కువ కలుపుకుని తింటా ఉన్నారు. కొంచెం ఎక్కువ వీళ్లకు క్వాంటిటీ ఇవ్వమని కూడా చెప్పడం జరిగింది.ఆ రోజు మండలానికి సంబంధించినటువంటి ఇరిగేషన్ ఏఈ ఈ స్కూల్ కి స్పెషల్ ఆఫీసర్ గా ఇక్కడకు రావడం జరిగింది, వారికీ కూడా విషయం చెప్పడం జరిగింది. ఆయన కూడా విద్యార్థులను కలిసి ఇక్కడ జరుగు తున్నటువంటి అన్ని విషయాలను తెలుసుకొని, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, విద్యావ్యవస్థ సక్రమంగా నడిచేలా మీరు స్పెషలాఫీసర్ దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మరి ఇంత నిర్లక్ష్యంగా ఉందనడానికి నిన్నొక్కటే రోజు, మూడు స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు. మొన్నటి రోజున విద్యార్థులు రోడ్డెక్కి నడుచుకుంటూ పోయి కలెక్టర్ కార్యాలయం పోయి తమ సమస్యలు చెప్పుకునే స్థితిని చూస్తే మరి ప్రభుత్వానికి పూర్తిగా నిర్లక్ష్య ధోరణి కనపడతా ఉన్నది. మేము కూడా బాధ్యత కలిగినటువంటి ప్రతిపక్ష పార్టీగా ఈ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా ఎక్స్పోజ్ చేసి ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడం కొరకు కార్యక్రమాన్ని మేము చేస్తే ఇక్కడ ఉండేటువంటి నాయకులు మేము కమిట్మెంట్ తో చేస్తా ఉంటే మాపై విమర్శలు చేస్తున్నారు. నేను రాకుండా మీరు ఈ సమస్యలు రాకుండా చూసుకుంటే మిమ్మల్ని ప్రజలు అభినందిస్తారు.ఈ రోజు విమర్శలు చేయడం వల్ల సమస్య నుంచి తప్పించుకో లేరని, ఈరోజు మీకు అర్థమైంది.కాబట్టి ఇప్పటికైనా ఈ జిల్లాలో ఉండేటు వంటి విద్యా వ్యవస్థ అదే విధంగా హెల్త్ డిపార్ట్మెంట్ రెండు కూడా నిర్లక్ష్య ధోరణి లో ఉన్నాయి. మరీ జిల్లా జనరల్ అసుపత్రిలోని కింది స్టాఫ్ అంతా కూడా మరి రాజకీయ ప్రమేయం తోటి నియమించబడ్డారు. కాబట్టి అక్కడ ఎవరు కూడా సరిగా కో ఆపరేట్ చేయడం లేదు. ఇక్కడ వంట వండే వాళ్ళలో ఏదో నిర్లక్ష్యం ఉందని చెప్పి మరి ఇక్కడ ప్రిన్సిపాల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి వెంటనే ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా ఇక్కడ జరుగుతున్నట్టువంటి పరిణామాలను, మీ పిల్లల ద్వారా తెలుసుకుని మీరు ఇక్కడ మా దృష్టికి తీసుకురావాలని, ఎందుకంటే పిల్లలు చెప్పడానికి భయపడతా ఉన్నారు. ఎందుకంటే ఇక్కడ మేము ఉంటాము, మాకు ఎలాంటి పనిష్మెంట్స్ ఉంటాయో అని భయపడుతున్నారు.కాబట్టి మీరే పిల్లలు నుంచి సమాచారం సేకరించి మా దృష్టి తీసుకెళ్తే తప్పకుండా వీటిని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తెలియజేస్తూ.ఇప్పటికైనా స్పెషల్ కమిటీ నియమించి కనీసం వారంలో ఒకరోజు సర్ప్రైజ్ విజిట్ చేసి ఫుడ్ క్వాలిటీ ఎట్లుంది, ఎంత క్వాంటిటీ ఇస్తా ఉన్నారు, ఎడ్యుకేషన్ ఎట్లా ఉన్నది. అనే విషయాలపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.

## బొగ్గు వేలం పాటలో పాల్గొంటే లాభం అని ఆనాడే చెప్పాము

- బిఎంఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్



**భూపాలపల్లి, ఆగస్ట్ 5 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా ఓసి 2 లో గెట్ మీటింగ్ సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్ బిఎంఎస్ హిట్ కార్యదర్శి నాగుల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా బిఎంఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ , బ్రాంచ్ ఉపాధ్యక్షుడు సుజంధర్ సమావేశానికి హాజరై మాట్లాడుతూ. బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటేనే సింగరేణికి లాభం అని చెబుతూ వచ్చింది, ఈ విషయాన్ని బి.ఎం.ఎస్.అనేకసార్లు సింగరేణి యాజమా న్యానికి, ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, కొన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వాలకు వంత పాడుతూ పట్టించుకోలేదు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని అసంబద్ధమైన, అబద్ధపు ప్రచారం చేస్తూ కార్మికులను కూడా తప్పుదోవ పట్టించాయి. దాంతో కోయగూ డెం, జెవిఆర్ఓసి గనులు ప్రైవేట్కు వెళ్లిపోవడానికి కారణమైన ఈ పరిణామానికి బాధ్యులైన కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని బి.ఎం.ఎస్. డిమాండ్ చేస్తోంది.ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి రఘుపతి రెడ్డి , రాసకట్ల సాగర్ , సదానందం తాండ్ర మొగిలి సారా శ్రీనివాస్ కుమర్ బ్రాంచి నాయకులు,వెంకటేశ్వర్లు మారం లక్ష్మణ్, ఓరమ్ లక్ష్మణ్ ,రాంచందర్ పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 5 (జనంసాక్షి):** తల్లిపాలతోనే పిల్లల ఆరోగ్యం మెరుగు పడుతుందని ఉప్పరపల్లి అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రాలో అంగన్వాడి టీచర్ ఊడుగుల రజిత అధ్యక్షతన ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్స వాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాల వల్ల కలిగే లాభాలు అనేకంగా ఉన్నాయని ఆమె అన్నారు. పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లి దగ్గర ఉండి ముర్రుపాలు తాగించడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు.ఆరు నెలల వరకు పుట్టిన శిశువుకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వేదప్రకాష్, అంగన్వాడి ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల ఆగస్టు 5 (జనంసాక్షి):** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి రవి, కంచు చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు .కాగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట కాంగ్రె స్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రవి, యూత్ అధ్యక్షుడు రాంబాబు, చిట్యాల టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు, నాయకులు కొత్తపల్లి రాము, గోపగాని శివకృష్ణ, గోల్కొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, గోపగాని వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, కంచు తిరుపతి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కమిషనర్‌ను ఆహ్వానించిన మాజీ కౌన్సిలర్



**పరకాల, ఆగస్టు 5 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి వార్డు సమస్యలపై పలు మార్లు అధికారులకు విన్నవిం చినా ఫలితం లేకపోవడంతో స్వయంగా కమిషనర్‌ను ఆహ్వానించి సమస్యలను కమిష నర్ దృష్టికి తీసుకువచ్చారు.పరకాల పట్టణంలోనే పలు సమస్యలకు పెట్టింది పేరైన తొమ్మిదో వార్డ్‌ను కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించి ప్రజా సమస్యలను తెలుసు కోవాలని విన్నవించడంతో పరకాల పురపాలక సంఘం కమిషనర్ మంగళ వారం రోజున తొమ్మిదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం అధికారుల తో కమీషనర్ శ్రీనివాస కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుం టూ స్వయంగా వీక్షించారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సమస్య వర్షాకాలం వచ్చిందంటే కాలనీలలోని కాలనీవాసులు ప్రజలు ఇండ్లలో నుండి బయటికి కాలు పెట్టలేని పరిస్థితి వర్షాకాలంలో ముంపుకు గురై ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలను ఆవిష్కరించిన

- మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్



**మరిపెడ ఆగస్టు 5(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, తన నివాసంలో, రాష్ట్ర రెండవ మహాసభ తెలం గాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ,ఆర్బి గెస్ట్ హౌస్‌లో మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ , మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాషిపాంగు రవికాంత్, మరిపెడ మండల యుత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం,రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను, ఆవిష్కరించారుఈ కార్యక్రమ ంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం మరిపెడ మండల అధ్యక్షులు చింత వెంకన్న, కార్యవర్గ సభ్యులు, తప్పెట్ల సైదులు ,చింత దిలీప్, పాల్గొన్నారు

# వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై సమీక్ష

• వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 05(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ఏటూరు నాగారంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పేరూరు, వాజేడు, కన్నాయిగూడెం, రొయ్యూరు, మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణ పెల్లి చెందిన వైద్యాధికారులకు, ల్యాబ్ టెక్నీషియయన్ లకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ, ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, సమయపాలన పాటించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందినీ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎంసిహెచ్ టీమ్ డాక్టర్లు, ఏపీడమిక్ టీం డాక్టర్లు లతో గ్రామాలలో, ఆశ్రమ, గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకోవాలని, ఆ షెడ్యూల్ ప్రకారము ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. 102 మరియు 108 వాహనాలు తరలించడానికి అందుబాటులో ఉండాలని వారినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సమన్వయ పర్చుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో గాని ఏటూరు నాగారంలో, వెంకటాపురం లో గాని జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలను చేసి నిర్ధారణ అయిన వ్యక్తి వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు సమాచారాన్ని అందించి, రోజువారి రిపోర్టు ను జిల్లా కార్యాలయంకు పంపించాలని, ల్యాబ్ టెక్నీషియన్లను



ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కేసు నిర్ధారణమైన గ్రామాలలో దోమల నియంత్రణ కార్యక్రమాలైన నీటి నిల్వలలో ఉన్న లార్వాను తొలగించడం నీటినిలువలపై మూతలు పెట్టుకోవడం యాంటీ లార్వా స్ప్రే చేయడం, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆఫీసర్లకు డిఎం అండ్ హెచ్ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనత నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, శిశు ఆరోగ్యము వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, డాక్టర్ సుమలత, డాక్టర్ యమునా, డాక్టర్ అఖిల, డాక్టర్ గౌతం, డాక్టర్ వరప్రసాద్, ఏఎంఓ దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**నెరడిగొండ ఆగస్టు5(జనంసాక్షి):** మండలంలో లింగట్ల గ్రామం సమీపంలో వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు. మరొక ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ ఇమ్రాన్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి ఇచ్చోడ మండలంలోని సల్యదా గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి చిక్రం సోమేశ్ (25)మరొకరు తొడసం హనమంతు(25)అను ఇద్దరు కలసి బైక్ మీద ఖానాపూర్ మండలంలోని రాయదరి నుంచి ఇచ్చోడ కు తిరిగి వస్తున్న క్రమంలో సోమవారం రోజున రాత్రి నెరడిగొండ మండలంలోని అరెపల్లి లింగట్ల గ్రామ సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ఆగివున్న ఓ వాహనాన్ని ఢీకొనడంతో చిక్రం సోమేశ్ కు బలమైన గాయలపాలయి అక్కడికక్కడే మృతి చెందాడు.మరొకరు తొడసం హనుమంతు కు గాయాలయ్యాయి.ఇతనికి చికిత్స నిమిత్తం నిర్మల్ హాస్పిటల్ తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్ఐ ఇమ్రాన్ పేర్కొన్నారు.

## లాలా నాయక్‌ను పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్



**ఖానాపూర్ రూరల్ 5 ఆగష్టు (జనంసాక్షి):** ఖానాపూర్ మండలంలోని రాజుర చందునాయక్ తండాకు చెందిన లాలా నాయక్ అనారోగ్య రిత్య నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంగళ వారం బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ దేవేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్ళి లాలా నాయక్ పరామర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని దేవేందర్ రెడ్డి ఆసుపత్రి వైద్యులను కోరారు వెంట ఖానాపూర్ మండల నాయకులు ఉన్నారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, ఆగష్టు 05 (జనంసాక్షి):** చిల్పూర్ మండల కేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని స్వామి వారికి అష్టదళ పాద పద్మారా ధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు-కిరణ్మయి దంపతులు 516రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కార్యని ర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, ఆలయధర్మకర్తల మండలిసభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమే శ్,గోలి రాశేఖర్, సూపరిండెంట్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్‌కే మోహ న్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను విరివిగా నాటాలి

• చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి



**చెన్నారావుపేట, ఆగస్టు 5 (జనంసాక్షి):** మొక్కలను విరివిగా నాటాలని చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందితో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని ప్రతి ఒక్కరు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. మొక్కలను మనం కాపాడితే అవి చెట్లుగా పెరిగి నీడను ఇస్తూ మనల్ని కాపాడతాయని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ ఇస్తారి, పోలీస్ కానిస్టేబుల్లు క్రాంతి కుమార్, జగదీష్, యాకన్న, స్వామి, హోంగార్డులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన

• జిల్లా కలెక్టర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఘనపూర్ స్టేషన్ కార్యాలయాన్ని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల విక్రయం ,ధరల పట్టిక ,స్టాక్ రిజిస్టర్, రైతుల నమోదు రిజిస్టర్, గోదాంలో ఉన్న నిల్వ బస్తాలపై వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జిరాక్స్‌లు ప్రతిరోజు ఫైల్ చేయవలసి నదిగా ఆదేశి ంచారు.ఒక ఎకరానికి ఒక బస్తా చొప్పున, ఒక రైతుకు ఐదు బస్తాలు మించకుండా చూసుకోవాల ని తెలియజేశారు.ఒక రైతు ఎరువులు తీసుకున్న తేదీ నుండి కనీసం15 రోజుల వ్యవధి తో మళ్లీ తీసుకోవచ్చ ని సూచించారు. స్టాక్ జీరో అవకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వ ర్లు,మండల వ్యవసాయఅధికారి చంద్రన్ కుమార్ , ఆర్ఐ శ్రీకాంత్,ఏఈఓ నర్సింగ రావు, సంఘ సీఈవో మాగ్దూమ్ అలీ ,సిబ్బంది మతిన్ అలీ, రాజు, రాంప్రసాద్, సృజన, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## కేంద్రం అందజేస్తున్న పథకాలను అందజేయడానికే గడప గడపకు బిజెపి

• బిజెపి చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను అందజేయడానికే గడప గడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చిల్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ అన్నారు. జనగామజిల్లా బీజేపీ అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశా ల మేరకు, చిల్పూర్ మండల బీజేపీ అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్, కన్నెబోయిన అశోక్ ఆధ్వర్యంలోభారతీయ జనతాపార్టీ చేపట్టిన గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో ఘనంగానిర్వహించారు.ఈ సంద ర్భంగా మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభి వృద్ధి పథకాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసా గిస్తున్నామని అన్నారు. గడప గడపకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలోవెల్లి అభివృద్ధిఫలాలను ఇంటింటికి అందిస్తున్నది బీజేపీ పార్టీ, కేంద్ర ప్రభుత్వమని ప్రజలకు తెలి యడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి గృహాన్ని సందర్శిస్తూ ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, హర ఘర్ నల్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి కేంద్ర పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ల అనిల్ కుమార్, కనేబోయిన అశోక్, ముక్కెర వంశీ, రమేష్, రాజు, సంపత్ పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వ్యక్తులు అరెస్ట్

**కాసిపేట ఆగస్టు 5(జనంసాక్షి):** కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమటిచేను గ్రామానికి చెందిన రామటంకి శివరాంపై అదే గ్రామానికి చెందిన జాడి రవి, అతని కుమారుడు జాడి సాయికుమార్ లు ఇటీవలే దాడికి పాల్పడ్డారు. తనపై కత్తితో దాడి చేసి గాయపరిచారని రామటెంకి శివరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాసిపేట ఎస్ ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.



# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

- **పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భానుప్రసాద్**



**భీమదేవరపల్లి:ఆగస్టు 05(జనంసాక్షి):** బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ డిమాండ్ చేశారు.భీమదేవరపల్లి మండలం ములుకనూరులో అంబేద్కర్ కూడాలి వద్ద మంగళవారం ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్,రియంబర్స్మెంట్,8000 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి పద్దెనిమిది నెలలు గడుస్తున్నా అబద్దాల మాటలతో కోటలు దాటాయి.కానీ ఆచరణలో ఒక అడుగు కూడా పడలేదని తెలిపారు.ప్రభుత్వ నిర్లక్ష్యం,నిధులు,విడుదల కాకపోవడం వల్లవిద్యార్థులు రోడ్డున పడ్డారని విమర్శించారు.విద్యార్థులగోడు వినక పోవడం సిగ్గుచేటు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకుల హాస్టల్‌లో విద్యార్థులు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు విద్యారంగాన్ని పట్టించుకోకపోవడం ఒక దుర్మార్గమైన పాలన అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అన్ని ఇవ్వాలి విద్యార్థుల స్కాలర్షిప్, రియంబర్స్మంట్, పెండింగ్ లో స్కూల్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్ లో కొన్ని నెలలుగా బిల్లులు రాక హాస్టల్ మెంటల్‌కు తీవ్రమైన ఇబ్బందులు హాస్టల్ వార్డెన్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి విద్యరంగంపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే స్థానిక సంస్థ ఎన్నికలలో విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.విద్య రంగ సమస్యలు పరిష్కరిం చాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల అధ్యక్షులు నరికే పవన్ కుమార్,కార్యదర్శి కొండ చరణ్,మండల కమిటీ సభ్యులు చిర్ర సాయిచంద్, పెండ్యాల బన్నీ,గండికోట సురేష్, లోకిని బన్నీ, శ్రీపతి రామ్ చరణ్ ,తాళ్ల సిద్ధార్థ,మాడుగుల జోసెఫ్,చిదురాల సాయి,గణేష్ సిద్ధార్థ, సుమంత్, అభిలాష్ వర్షిత్ విగ్నేష్ విశ్వతేజ, సాయి,చిన్న రామ్, చరణ్,కపిల్,ప్రసాద్, టేకుమట్ల అభి,గణేష్,విష్ణువర్ధన్,అభిరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిషప్ జాకబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం



**దంతాలపల్లి ,ఆగస్టు 5 (జనంసాక్షి):** ఈరోజు దంతాలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు గ్రేస్ సర్వీసు సొసైటీ, ఖమ్మం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్, పలకలు ,పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ వేణు, మురళి రెడ్డి, జాన్‌లు సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆదేశానుసారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన యుపిఎస్ బిరిసెట్టిగూడెం, వాల్య తండా, ప్రాథమిక పాఠశాల దాట్ల, యుపిఎస్ బొడ్లాడ, దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల, పెద్ద ముప్పారం ప్రాథమిక పాఠశాల, రేఖ్య తండా, యుపిఎస్ ఆగపేట, ప్రాథమిక పాఠశాల నిదానపురం లలో మొత్తం 720 మంది విద్యార్థులకు బ్యాగ్స్ , నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీదేవి మేడం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు అవసరమైన బ్యాగులు ,నోట్ బుక్స్, పెన్నులు పలకలు అందజేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు వారు ఇచ్చిన మెటీరియల్ నీ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ , ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఎంఆర్సి సిబ్బంది ప్రవీణ్, శ్రీ కవిత, షారుణ్, మహేష్ పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- **నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్**



**చెన్నారావుపేట, ఆగస్టు 5(జనంసాక్షి):** పేదల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బొబ్బ యాదమ్మకి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెకు హక్కు పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద వాడికి అందించాలనే సంకల్పంతో ఉందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ సంక్షేమ ఫలాలు అందుతాయని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఆర్థికంగా పేదోడి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఊరూరా సంబరాలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ గుగులోతు ఈర్యా నాయక్, కాంగ్రెస్ మండల కార్యదర్శి చెవ్వ వెంకన్న, బిసి సెల్ మండల కార్యదర్శి చెవ్వ సంపత్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుగులోతు నాని, సీనియర్ నాయకులు మెంతుల రమేష్, చెవ్వ బక్కన్న, జయేందర్ రెడ్డి, నన్నెబోయిన భిక్షపతి, కంది నారాయణ రెడ్డి, దొంతి శ్రీను, వల్ల సదయ్య, బండారి సతీష్, సంతోష్,బోబ్బ లక్ష్మి, వెంకటమ్మ భద్రమ్మ, రాధిక, రఫి, క్రిష్ణమాచారి, కుమార స్వామి, పాల్గొన్నారు.

# ఆరోపణలు మాని అభివృద్ధికి సూచనలు చేయండి

- **మండల అధ్యక్షుడు దయానంద్**

**ఖానాపూర్ ఆగస్టు 05 (జనంసాక్షి):** అధికార ప్రభుత్వంపై ఆరోపణలు మాని అభివృద్ధి పై సూచనలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ సూచించారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు తాము అధికారంలో ఉన్నంతకాలం చేసిందేమీ లేక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ఓర్చుకోలేక ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఎద్దేవా



చేశారు. ఇప్పటికైనా అనవసరపు ఆందోళనలు మానుకొని అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. ఎమ్మెల్యే అను నిత్యం ప్రజల్లో మసులుకొంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి నివృత్తి కోసం కృషి చేస్తున్న తీరును తట్టుకోలేకనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమను గుర్తించాలనే సంకల్పంతో అధికార పార్టీపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ మధిర సత్యనారాయణ, షౌకత్ పాషా,ఉన్నారు.

# ప్రమాదం పొంచి ఉన్న.. నిర్లక్ష్యంగా విద్యుత్ అధికారులు.!

- **నూతన స్తంభం ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఫార్మర్ అమర్చేందుకు కాలయాపన**



**మల్హర్, ఆగస్టు 05 (జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచర్ల లోని సుంకరి పల్లె ఫ్రెండ్స్ గజానన మండపం మూల మలుపు వద్ద ఓ విద్యుత్ స్తంభం అత్యంత శిథిలమై పూర్తిగా ఒక వైపుకు ఒరిగి పోయి విద్యుత్ పోల్ కు క్రాక్స్ ఏర్పడి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంది. గత ఏడాది ఆ పల్లె వాసులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగ విరిగి శిథిలావస్థలో ఉన్న స్తంభం పక్కనే నూతన స్తంభం ఏర్పాటు చేసిన అధికారులు ఏడాది గడుస్తు న్నా పాత విద్యుత్ స్తంభానికి ఉన్న ట్రాన్స్ఫార్మర్‌ను నూతన స్తంభానికి అమర్చేందుకు మాత్రం నిలువెత్తు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్పుడే పట్టించుకుంటారా? అని సుంకరిపల్లె ప్రజలు విద్యుత్ అధికా రుల పై మండిపడుతున్నారు.శిథిలమైన విద్యుత్ స్తంభాన్ని తొలిగించి నూతన స్తంభా నికి అమర్చేందుకు విద్యుత్ అధికారులు ఏడాది కాలంగా కుంటి సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడుతున్నారు. సంబంధిత ఉన్నతాధి కారులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి అత్యంత ప్రమాద కరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలిగించి నూతన స్తంభానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లు బిగిం చేందుకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు సేవ చేయడం ఎంతో అదృష్టం

- **20 వేల రూపాయల విలువగల టై, బెల్ట్, ఐడికార్డ్‌ల బహూకరణ**



**మంగపేట ఆగస్ట్ 05 (జనంసాక్షి):** ఏజెన్సీ ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ప్రవాస భారతీయులైన ముప్పిడి సుస్మితా రెడ్డి, వైజయంత్ రెడ్డి దంపతులు అన్నారు. మంగళవారం సుస్మితా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల విలువ గల టై, బెల్ట్, ఐడికార్డ్‌లను మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయురాలైన ముప్పిడి సుస్మితా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విద్యను మంచిగా అభ్యాసించి విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సుస్మితా రెడ్డి తండ్రి ఎడవెల్లి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధిస్తారో వారికి 1000 రూపాయలనుఅలాగే ద్వితీయ స్థానంలో ఉన్నవారికి 500 రూపాయల బహుమతి ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. అలాగే విద్యార్థులకు బహుకరించినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు క్రాంతి, చంద్రశేఖర్, నాగేందర్, నాగేశ్వర రావు, అనంతరావు, నాగేందర్, సతీష్, పూర్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి



**పరకాల, ఆగస్టు 5 (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్ర చారాలను తిప్పికొట్టాలని కోరుతూ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో రాష్ట్రమాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రత్యక్ష ప్రసారంలో చేస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం గీసుగొండ మండల ంలో ఏర్పాటుచేసిన ఎల్ఈడీ స్క్రీన్ లో పార్టీ శ్రేణులతో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలు వీక్షించారు. పరకాల ,నర్సంపేట నియోజకవర్గాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నా రు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరపత్రం ఆవిష్కరించిన రాంలాల్



**మరిపెడ ఆగస్టు 5 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా నాయకులు మరిపెడ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ మంగళవారం రోజున ఆర్ అండ్ బి అతిథి గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో, ప్రమోద్ ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మూడు శ్రీ కుమార్ ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు బోడ శ్రీను, గూగులోతు రాజు , ఇస్లావత్ హేమ, యాకుబ్ పాష, అలువాల ఉమేష్ చంద్ర పాల్గొన్నారు.

## వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలి

- ఈ నేల13 హైదరాబాద్
- ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లి:ఆగస్టు05(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలంలోని మంగళవారం ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ముస్తఫాపూర్, గట్లనర్సింగాపూర్, మంగళపల్లె, బోల్లంపల్లి గ్రామాల్లో వికలాంగులు,వృద్ధులు,వితంతువులు ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు చేనేత గీత కార్మికులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ,అరు వేయిలుకు పెంచాలని వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత,గీత,బీడీ కార్మికుల పెన్షన్ రూ నలుగు వేయిలకుపెంచాలని,అలాగే పూర్తి స్థాయి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 వేలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.ఆగస్టు13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే వికలాంగుల చేయూత కార్మికులు మహా గర్జన చలో హైదరాబాద్ కు తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

- ఎస్సై టివిఆర్ సూరి
- డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన వారికి జరిమానాలు విధింపు

**మంగపేట ఆగస్ట్ 05 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ప్రధాన కూడలిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించగా వివిధ గ్రామాలకు చెందిన 29 మంది వాహనదారులకు కేసులు నమోదు చేయడం జరిగింది అని స్థానిక ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు. మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన 29 మందిని కోర్టులో హాజరు పరచగా వారికి కోర్టు జడ్జి 35 వేల రూపాయల ఫైన్ ను విధించినట్లు వారు తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన ఆరుగురికి మూడు రోజుల జైలు శిక్షలు జడ్జి విధించినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

- తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

**తొర్రూరు, ఆగస్టు 5 (జనంసాక్షి):** తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పులిగుజ్జ వీరయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున వారికి ఆర్థిక సహాయం అందించిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి.వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి,తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు చుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, బాలు నాయక్, వల్లపు నారాయణ, వల్లపు ఐలయ్య, తలారి అశోక్ పాల్గొన్నారు.

# కన్నెపల్లి పంప్ హౌస్‌ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన కాంగ్రెస్ శ్రేణులు

- మేడిగడ్డ ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్ల కుంభకోణం చేసిన ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం
- బాహుబలి మోటర్లు మునిగిపోతే కాంగ్రెస్ శ్రేణులను రానీయకుండా అడ్డుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే



**కాళేశ్వరం , ఆగస్టు 04, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద కల కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనలో బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడిన మాటలు అసత్య ప్రవచనాలని అభివృద్ధి పదంగా వెళుతున్న కాంగ్రెస్ పై బూడిద చల్లడమే అని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు వచ్చి కన్నెపల్లి పంప్ హౌస్ ని అపవిత్రం చేశారని కాంగ్రెస్ శ్రేణులు పసుపు నీళ్లతో పంప్ హౌస్ ను శుద్ధి చేసి బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్ల కుంభకోణం చేసిన ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం మీద మాజీ ఎమ్మెల్యే నీతి వాక్యాలు పలికితే ప్రజలు గుడ్డిగా నమ్మే కాలం పోయిందని అన్నారు ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే బాహుబలి మోటార్లు నీటిలో మునిగిపోయాయని అన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగినపుడు పంప్ హౌస్ మోటార్లు ఎందుకు రన్ చేయలేదని ప్రశ్నించారు. ప్రజలని మభ్య పెట్టడం మీకు కొత్త కాదని అందుకే ప్రజలు మిమ్మల్ని గద్దె దించారని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని ప్రతి ఒక్క రూపాయికి ఇపుడు లెక్క చెప్పే సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధి హామీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంచినీళ్ల దుర్గయ్య, మాజీ ఎంపీపీ బందెల సత్తెమ్మ, మాజీ ఎంపీటీసీ రెవెల్లి మమత నాగరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు అశోక్,షకీల్, అరుణ్, సారయ్య పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాళేశ్వరం ప్రాజెక్టు

**కాళేశ్వరం , ఆగస్టు 04,(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలోని కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద సోమవారం జరిగిన కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనలో బి ఆర్ ఎస్ శ్రేణులు మాట్లాడిన మాటలు అసత్య ప్రచారాలు అని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులంతా కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎవరిపై తాము అక్రమ కేసులు పెట్టలేదని బిఆర్ఎస్ నాయకుని పై కేసు ఎందుకు ఫైల్ అయ్యిందో ప్రజలకు, పోలీసులకు తెలుసు అని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితుల భూమి 20 గుంటలు అక్రమంగా తీసుకొని దళితులపై అక్రమ కేసులను బనాయించింది బిఆర్ఎస్ నాయకులేనని ఎద్దేవా చేశారు. తనను అక్రమంగా 24 గంటలు పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టి చీటింగ్ కేసు నాపై పెట్టింది మీ బిఆర్ఎస్ నాయకులే అది గుర్తులేదా అని రాజబాబు ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ది దళితులను చంపించిన రాజకీయం అని ఆరోపించారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు కడితే మేడిగడ్డ కుంగిపోయే, అన్నారం పగిలిపోయే, కన్నెపల్లి పంపులు మునిగిపోయే అని ఎద్దేవా చేశారు.కెసిఆర్ జైలు కి పోతాడేమో అనే భయంతో బిఆర్ఎస్ నాయకుల కాళేశ్వరం డ్రామా అని అన్నారు



.ప్రజలకు నీ పాలనలో ఎలాంటి న్యాయం జరగలేదు కాబట్టి మళ్ళీ నిన్ను మంథని ప్రజలు నమ్మరు అని ఇకపైన చిల్లర విమర్శలు చేస్తే ఊరుకోమని పుట్ట మధుని హెచ్చరించారు.

## తల్లి ముర్రుపాలు బిడ్డకు ఆరోగ్యం

- సిడిపిఓ రాధిక



**మహదేవపూర్ ఆగస్టు 5 (జనంసాక్షి):** మహదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ అయిత రాధిక ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహదేవపూర్, ఎడపల్లి, పలుగుల, కాళేశ్వరం, సూరారం.సెక్టర్‌లోని పెద్దంపేట అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పెద్దంపేట అంగన్వాడి కేంద్రములో సిడిపిఓ రాధిక మాట్లాడుతూ. బిడ్డకు పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు పట్టుతు బాలింతలు కూడా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల్లో సూచించారు. అదేవిధంగా ఆరు నెలల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇస్తూ బిడ్డకు ప్రత్యేకమైన పాత్ర ఏర్పాటు చేసి తగినంత ఆహారము పెడుతూ బిడ్డ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని సిడిపిఓ అయిత రాధికసూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, పలిమెల సెక్టర్ సూపర్వైజర్ శివ రాణి ,అంగన్వాడి టీచర్ సువర్ణ, ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన



**చెన్నారావుపేట, ఆగస్టు 5(జనంసాక్షి):** మాజీ సర్పంచ్ జాటోతు స్వామి నాయక్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ పరామర్శించారు. మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ తండ్రి మాను అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ ఆయన స్వ గృహానికి చేరుకొని జాటోతు మాను మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, శంకరం తండా మాజీ సర్పంచ్ భూక్య బద్రు, అమీనాబాద్ మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, పత్తి నాయక్ తండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవికుమార్, మాజీ వార్డ్ సభ్యులు మురహరి శంకర్, జాటోత్ రఘు, దారావత్ రాములు, మిల్కూరి దామోదర్ రెడ్డి, గుండెబోయిన రమేష్, మిల్కూరి రవీందర్ రెడ్డి, బానోత్ సక్రు, బండి దిలీప్, దార రంజిత్, కర్నూరి రఘు, నాంపల్లి అబ్బయ్య, పోతరాజు నరసయ్య, అయిత తిరుపతి, పల్లకొండ నర్సయ్య, ఇమామ్, పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

నిర్వహణ,వంటగదిని పరిశీలించా రు. వంటగదిని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంటకు ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతతోఉండాలని,తాజా కూరగాయలనుమాత్రమే వాడాలని,మెనూప్రకారం భోజన తయారీ ఉండాలన్నా రు. వంట కి ముందు, ఆ తరువాత కూడా వంటగది ని శుభ్రంగా కడిగి పెట్టి శుభ్రంగా పెట్టుకోవాలన్నారు.

అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కష్టపడాలన్నారు.

ఇబ్బంది గా ఉండే సబ్జెక్ట్ లా మీద మరింత ఫోకస్ పెట్టి చదవాలన్నారు.ఎలాంటి మొహమాటంలేకుండా అర్థం కానీ పాఠాలను ఉపాధ్యాయులనుఅడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలన్నారు. కంప్యూటర్ క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులు ఏంనేర్చుకుంటున్నారు,ఎలా నేర్చుకుంటు న్నారని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సిహెచ్సి ని సందర్శించి,ఓపి రిజిస్టర్ను,సిబ్బంది రిజిస్టర్ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఓపి కొచ్చే ప్రతి పేషెంట్ కి మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు.ముందస్తుగా మెరుగై న వైద్యం అందించాలన్నారు. ఇన్ పెషేంట్ వార్డ్ ను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా, మందులు సమయానికి ఇస్తున్నారా అని పెషేంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక వ్యవ సాయ సహకార కేంద్రం (పి ఏ సి ఎస్) తనిఖీ చేసి పలు సూచనలు చేసారు. ఒకే రైతు గనుక రిపీటెడ్ గా వచ్చినట్లయితే వారినిగుర్తించి డాక్యుమెంట్స్ పరిశీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిందిగా సూచించారు.జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని,తహసీల్దార్,వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించకుండా నిందలు వేయడమే కాంగ్రెస్ పని

మభ్య పెట్టీ చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రతి పనికి 10శాతం కమిషన్ వసూళ్లు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీపీ వెంకన్న మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ మాజీ వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడ ఎస్ఐగా రాజ్ కుమార్ బాధ్యతలు



**కొత్తగూడ ఆగస్టు 5 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పోలీస్ స్టేషన్ కు ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన రాజ్ కుమార్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బదిలీపై రావడం జరిగింది. 2014 బ్యాచ్ కు చెందిన రాజ్ కుమార్ ముందుగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను బహుకరించారు.

## కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి

అందరికీ రాలేదన్నారు. నేడు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అదరాబాదరగా రెండు విడతలుగా రైతుబంధు వేశారన్నారు. ప్రభుత్వం రైతులను మోసం చేయడమే కాకుండా అబద్ధాలు కూడా ఆడుతున్నదని ఆరోపించారు. కేంద్రం యూరియా ఇవ్వకపోవడం వల్లనే రాష్ట్రంలో కొరత ఏర్పడిందని అబద్ధాలు ఆడి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. 2024బి 25 రబీ లో రాష్ట్ర రైతాంగానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమంటే 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇచ్చిందన్నారు. అయినప్పటికీ ఇక్కడ కొరత ఉందని చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశం మొత్తంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేనప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కొరత ఎందుకు ఏర్పడిందో ముఖ్యమంత్రి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

దీనికి ముందుగా రాష్ట్ర అధ్యక్షుడిని గూడెం వంతెన వద్ద బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు కరీంనగర్ చౌరస్తా వద్ద గల శివాజీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం బైక్ ర్యాలీగా వచ్చి



రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మల్కా కొమురయ్య ,చిన్నమైల్ అంజిరెడ్డి ,జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మాజీ అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ,మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత , నాయకులు గోమాసే శ్రీనివాస్ , రజనీష్ జైన్, తమ్మినిడి శ్రీనివాస్ ,హరి గోపాల్ రావు, బొప్పు కిషన్ ,నరేష్ చంద్ జైన్, ముత్తే సత్తయ్య, మల్లారెడ్డి, గుండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే కు రైతులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 05(జనం సాక్షి):** సర్వేలో ఎటువంటి పొరపాటు జరగకుండా, నిష్పక్ష పాతంగా పారదర్శకంగా త్వరితగతిన రీ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామం నూగురు(జి) పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) కింద భూ సరిహద్దుల సమగ్ర సర్వేపై నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రీ సర్వే పై సరిహద్దుల గుర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూగురు(జి) గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి ప్రక్రియ మొదలు పెడతామని తెలిపారు. సర్వే ఏజెన్సీ పహానీ లో వివరాలు, పట్టదారుల వివరాలు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ఫీల్డ్ రిజిస్టర్, నక్షా రూపొందించినున్నారని తెలిపారు. సర్వే లో ఎటువంటి పొరపాటు జరగకుండా, రీ సర్వే నిర్వహించాలని నిష్పక్షపతంగా వ్యవహరించాలని,కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు రీ సర్వే కు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, సర్వే ఏజెన్సీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి తీరు మార్చుకోవాలి



**పాలకుర్తి, ఆగస్టు 05(జనంసాక్షి) :** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తీరును మార్చుకోవాలని నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకుడు, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచు గంగు కృష్ణమూర్తి నివాసంలో అసమ్మతి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అసమ్మతి నాయకుడు కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు లేదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్లోకి వలస వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తుందని దీంతో అసలైన కాంగ్రెస్ నాయకులు నిరాశ, నిస్పృహకు గురవుతున్నారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలైన కాంగ్రెస్ నాయకులకే తగిన గుర్తింపును ఇచ్చి పోటీలో నిలబెడుతామన్నారు. ఝాన్సీరెడ్డిపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసు న్నట్లు తెలిపారు. అందరిని కలుపుపోయి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట హనుమాండ్ల తిరుపతిరెడ్డి, నిరంజన్రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేయాలి

**ఏఎంసీ, పిఎసిఎస్ చైర్మన్ లు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ రావు.**

**తొర్రూరు , ఆగస్టు 05 ( జనం సాక్షి) :** ఎవరేంతో వారికంత రాహుల్ గాంధీ సూచనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రతి ఒక్కరు తెలపాలని.. బీసీల రిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేసి బీసీల హక్కులను సాధించుకోవాలని తొర్రూరు ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు లు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా వారికి మద్దతు తెలుపుతూ అరిపిరాల గ్రామంలో బహుజన సామాజిక కార్యకర్త తలారి అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి రెడ్డి, హరి ప్రసాద్ రావు, రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి లు హాజరై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే ది సావిత్రిబాయి పూలే ల విగ్రహాలకు పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో బీసీ లపై కేంద్ర ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి ప్రేమ లేదని కేంద్ర ప్రభుత్వము బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేసారు.

**ఏ.ఎం.ఎం చారిటబుల్ ట్రస్ట్ తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత**

హనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి బాధిత కుటుంబాల ను పరామర్శించి ఆర్థిక చేయూత ను అందించారు. తొర్రూరు పట్టణానికి చెందిన గొల్లపల్లి సురేష్, తొర్రూరు మండలం హరిపిరాల గ్రామంలో పులుగుజ్జ జీడయ్య, వల్లపు మల్లమ్మ, మిట్టకోల వెంకట్రామ్ నర్సయ్య, వల్లపు కమలమ్మ పలువురు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున ట్రస్ట్ వ్యవస్థాపకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని అవసరార్థులను ఆదుకునేందుకే ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ టెస్ట్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడమే ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం, నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, బాలు నాయక్, వల్లపు నారాయణ, వల్లపు ఐలయ్య, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 5 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు.